మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 225 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

శుక్రవారం 25 అక్టోబర్ 2024

## దూసుకొస్తున్న 'దానా'

8లో..



## మాది ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం

# మేం మీ వెంటే



## నేడే డీఏపై కీలక ప్రకటన చేస్తాం

- ఉద్యోగ సంఘాల జేఏసీతో సీఎం రేవంత్ రెడ్డి భేటి
- పలు అంశాలపై ప్రతినిధులతో చర్చించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఎసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత మిగతా 2లో..

## ప్రభుత్వంపై నమ్మకముంది

- సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారు.,
- ఒకటి రెండు రోజుల్లో ప్రకటన చేస్తామన్నారు..
- టీజీవో జేఏసీ



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను మిగతా 2లో..

## వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

### రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు

యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, (ప్రజా మంటలు): దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి మిగతా 3లో..

## శ్రీశైలానికి వరదప్రవాహం

నాలుగు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల



శ్రీశైలం, (ప్రజా మంటలు): శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. మిగతా 3లో..




## డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్, నియంత్రణ కమిటీలు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం మిగతా 2లో..

## అమిత్‌షాతో ఒమర్ అబ్దుల్లా భేటీ..

### జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చర్చలు!



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్ కు తిరిగి రాష్ట్ర హోదా ఇచ్చే అంశంపై చర్చ జరిగింది. ఢిల్లీలో ఈ అరగంట పాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. కొత్త ప్రభుత్వం కోసం కేంద్రం పూర్తి మద్దతు ఇస్తామని అమిత్‌షా పేర్కొన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర హోదాను పునరుద్ధరించ డానికి కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈమేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. గతంలో, 2019లో కేంద్ర ప్రభుత్వం 370వ ఆర్టికల్‌ను రద్దు చేయడం ద్వారా జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను తీసివేసింది, దీంతో జమ్మూకశ్మీర్ మరియు లడఖ్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారాయి. అయితే, ఈ నిర్ణయం తరువాత ఐదేళ్ల అనంతరం మిగతా 2లో..

## సింగరేణి కార్మికులకు తీపికబురు

- దీపావళి బోనస్ రూ.358 కోట్ల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం
- గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు): దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. మిగతా 2లో..

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

మంత్రి శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగ స్వామ్యాలకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఆ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ, వినికల్చర్ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయంలో శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మిగతా 2లో..

## భారాస సర్కారు కుంభకోణాలు

# పేలుడు ఖాయం

- దీపావళిలోపే పేలుతుంది
- చట్టాలను అతిక్రమించి అడ్డగోలుగా సంపాదించారు
- వారంతా తప్పక ఫలితం అనుభవిస్తారు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, (ప్రజా మంటలు): పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయని ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారన్నారు. వారిని అరెస్టు చేయాలా? లేదా జీవిత కాలం జైల్లో పెట్టాలా? అనేది చట్టం చూసుకుంటుందని మంత్రి తెలిపారు. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందన్న పొంగులేటి, అది ప్రభుత్వ నిర్ణయం కాదని స్పష్టం చేశారు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి వారు ఫలితాలు అనుభవించారని ఆరోపించారు. నాలుగో రోజు దక్షిణ కొరియాలో మిగతా 2లో..

## అందర్నీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలి

- మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడే మహిళా సాధికారత
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - 2047 వరకు వికసిత్ భారత్ కావాలి
- ఐదేండ్లలో సాగులోకి 30 లక్షల ఆయకట్టు - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా మంటలు): సమాజంలోని అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లతో కలిసి జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించినజిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, మిగతా 2లో..



## పొలిట్రిక్స్

రోడ్లపై ట్రాఫిక్ రూల్స్
జరూరే జనాలకు ,
రోడ్ల పై గుంతలేందని
అడుగొద్దు సర్కారుకు !
ప్రమాదాల కారణం
కాదొక్కటే ప్రజలు,
గ్రహించాలి రోడ్ల దుస్థితి
సుత మన పాలకులు !

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

## మాది ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం మేం మీ వెంటే

### నేడే డీఏపై కీలక ప్రకటన చేస్తాం



ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

### ప్రభుత్వంపై నమ్మకముంది



పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం" అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

### మంత్రి శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ



మైకేలా కూష్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు అవడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు ప్రతినిధి బృందానికి తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని ఆయన వెల్లడించారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు కోరారు. రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని ష్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు తీపికబురు

శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

## అమిత్‌షాతో ఒమర్ అబ్దుల్లా భేటీ..

### జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చర్చలు!

రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవడం ఖాయమైంది. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో కూడా రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన ఒక తీర్మానం ఆమోదించబడింది. అబ్దుల్లా ఈ రోజు సాయంత్రం ప్రధాని మోడీని కలుసుకుని ఆ తీర్మానం కాపీని సమర్పించే అవకాశం ఉంది.ఇకపోతే.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ 90 స్థానాలలో 42 స్థానాలను కైవసం చేసుకుని విజయం సాధించింది, దీంతో ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్‌సీ- కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. ఒమర్ అబ్దుల్లా సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఆమోదించారు.

## భారాస సర్కారు కుంభకోణాలు పేలుడు ఖాయం

పర్యటిస్తున్న రాష్ట్ర ప్రతినిధుల బృందం, మూసీ సుందరీకరణ తదితర అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేస్తుంది.'గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయి. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. కొందరు డబ్బులకు ఆశపడి ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుంది. మేము సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే పేలుతుంది. అరెస్టు చేయాలా, జీవిత కాలం జైల్లో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుంది. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుంది. మా నిర్ణయం కాదు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి సంపాదించారు. చట్టాలు అతిక్రమించిన వారు ఫలితాలు అనుభవిస్తారు." - మంత్రి పొంగులేటి దక్షిణ కొరియాలో గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నారు. అధికారులు ఆ దేశ రాజధాని సియోల్‌లో ముఖ్యమైన హాన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను ఇటీవల సందర్శించారు. అక్కడ కాలుష్యంలో ఉన్న హాన్ నదిని దక్షిణ కొరియా శుభ్రపరచి మంచి నీటి సరస్సుగా పునరుద్ధించింది. ప్రక్షాళన తర్వాత హాన్ నది ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా, జల వనరుగా ఏర్పడింది. ఈ క్రమంలో హాన్ నదిని గమనించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దశల వారీగా మూసీ ప్రక్షాళన చేసి తీరతామని, పరీవాహకంలో నివసించే ప్రతి పేదవాడికీ న్యాయం చేస్తామని తెలిపారు.



## డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్, నియంత్రణ కమిటీలు

### - తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగదారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది.

## అందర్నీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలి

వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

# అవసరమైతే ప్రజలకోసం జైలుకెళ్తాం

### - రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి

### - ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు





**ఆదిలాబాద్ (ప్రజా మంటలు):**

రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలో మోసపోయామని, మహారాష్ట్రలో చెప్పి కాంగ్రెస్‌ను ఓడించాలని సరిహద్దు గ్రామాల ప్రజలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఈ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ లుచ్చగాళ్లకు ఓటేయొద్దని మహారాష్ట్రలో ఉన్న బంధువులకు, దోస్తులకు గట్టిగా చెప్పండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆదిలాబాద్ వాళ్లకు అక్కడ చుట్టాలు, దోస్తులు ఉంటారు. కాంగ్రెస్ లుచ్చగాళ్ల సంగతి వారికి తెలియజెప్పండి.. మేం మోసం పోయాం.. మీరు మోసపోకండి అని చెప్పండి. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్లు, స్కూటీలు అని కథలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. ఈ కాంగ్రెస్ కు ఓట్లేస్తే మళ్లా మోసం జరుగుతదని గట్టిగా చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఈ పోరాటం ఈ రోజుతో ఆగిపోయేది కాదు. ఈ ఆదిలాబాద్ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందుంది. బోరాజ్ చెక్ పోస్టు వద్ద వంటావార్పు చేస్తే నేనొచ్చాను. ఇవాళ ఆదిలాబాద్‌లో అగ్గి రాజుకుంది. ముఖ్రా కే గ్రామం వద్ద ఆగి సర్పంచ్ మీనాక్షిని పలుకరించాను. రైతులంతా కలిసి పోస్టు కార్డులు కొన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా, పెన్షన్, తులం బంగారం, స్కూ.. ఎక్కడికి పోయినయ్.. ఎప్పుడు ఇస్తావని రాహుల్ గాంధీకి ఉత్తరం రాశారు. ఆనాడు ఉగ్గుపాలతోనే ఉద్యమాలు నేర్పిన గడ్డ ఆదిలాబాద్.. కుమ్రంభీం పుట్టిన ఈ గడ్డలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజు వస్తదని కేటీఆర్ అన్నారు. రుయ్యాడ గ్రామంలో రైతుల మీద కేసులు పెట్టారని తెలిసింది. రుణమాఫీ మోసాన్ని నిరసిస్తూ దిష్టిబమ్మ కాలపెడితే కేసులు పెట్టారు. వాళ్లను జైల్లో పెడుతారట.. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. మీ కోసం మేం జైలుకు వెళ్తాం.. మీరు ఇదే విధంగా మాకు శక్తినివ్వండి.. కాంగ్రెస్ నాయకులతో మేం కొట్లాడుతాం.. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో కొట్లాడినట్టే రేపు కూడా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.





# ఎపి పాలనలో ఏఐ వినియోగం: లోకేశ్



ముంబయి,అక్టోబర్24 (ప్రజా మంటలు): ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌తో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. ఏపీ పాలనా వ్యవహారాల్లో వేగవంతమైన, మెరుగైన సేవలకు ఏఐ టెక్నాలజీని వినియోగించుకోనున్నట్లు మంత్రి లోకేశ్.. జెన్సన్‌కు వివరించారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీకి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జెన్సన్.. రానున్న రోజుల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా అంతర్జాతీయంగా ఎలాంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయో వివరించారు. స్పీచ్ రికగ్నిషన్, మెడికల్ ఇమేజింగ్, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఏఐ వినియోగానికి అవసరమైన కంప్యూటింగ్ పవర్ టూల్స్, అల్గారిథమ్‌లను ఎన్విడియా అందిస్తోందని వెల్లడించారు.

# దాచేపల్లిలో డయేరియాతో ఇద్దరు మృతి

## పరిస్థితిని సమీక్షించిన మంత్రి నారాయణ



గుంటూరు,అక్టోబర్24(ప్రజా మంటలు): పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం అంజనాపురం కాలనీలో వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి చెందిన ఘటనపై మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. నీరు కలుషితం కావడం కారణంగా మరణించారా.. లేక వేరే కారణాలున్నాయా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదని అధికారులు మంత్రికి తెలిపారు. స్థానికంగా ఉన్న బోర్ల నీటిని విజయవాడ ల్యాబ్‌కు పరీక్షల కోసం పంపాలని మంత్రి ఆదేశించారు. అన్ని బోర్లను మూసివేసి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఇద్దరు మృతి చెందడంతోపాటు మరో ఆరుగురు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయడంతోపాటు పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు వివరించారు. డ్రైనేజీల్లో మురుగును తొలగించడంతోపాటు అన్ని మంచి నీటి బోర్లను తనిఖీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఇతర మున్సిపాలిటీల నుంచి సిబ్బందిని రప్పించాలన్నారు. సాధారణ పరిస్థితి వచ్చే వరకు మున్సిపల్, వైద్యారోగ్య శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్, ఆర్డీఎంఏ హరికృష్ణ, డీఎంహెచ్ వో రవికుమార్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస్, నగర పంచాయతీ కమిషనర్ అప్పారావు సమీక్షలో పాల్గొన్నారు.

# ఎపి హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు



మహేశ్వరరావు కుంచం | తూట చంద్ర ధనశేఖర్ | చల్లా గుణరంజన్

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితు లయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. వీరి నియామకం కోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఏపీ హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 'ఎక్స్'లో వెల్లడించారు. అలాగే, కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సీజేగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది.

# బాణాసంచా దుకానాలకు లైసెన్స్ తప్పనిసరి

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు): నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ. 11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ. 66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ్ర÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు. కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# కొనుగోళ్ల కోసం సోయా రైతుల ఆందోళన

ఆదిలాబాద్,అక్టోబర్24 (ప్రజా మంటలు): తేమ పేరిట సోయా పంటను కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ రైతులు ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలుపుతూ అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాధిక మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. బేల సబ్ మార్కెట్ యార్డులో కొనుగోళ్ల కోసం సొసైటీ అధికారులు బుధవారం నుంచి గ్రామాలవారీగా సోయా కొనుగోళ్ల కోసం షెడ్యూల్‌ను ప్రకటించారని తెలిపారు. దీంతో సోయా పంటను తీసుకొచ్చామని పేర్కొన్నారు. కానీ, మార్కెట్ యార్డులో సొసైటీ అధికారులు తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోలుకు నిరాకరించారని మండిపడ్డారు. మార్క్‌ఫెడ్ అధికారులు భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# పెరిగిన శ్రీశైలం హుండీ ఆదాయం

శ్రీశైలం,అక్టోబర్24(ప్రజా మంటలు): జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి హుండీ ద్వారా ఆదాయం భారీగా సమకూరింది. ఆలయ హుండీలను గురువారం లెక్కించారు. చంద్రావతి కల్యాణ మండపంలో పటిష్టమైన భద్రత, నిఘా మధ్య ఆలయ అధికారులు సిబ్బందితోపాటు శివసేవకులు ఉభయ దేవాలయాలు, పరివార దేవాలయాల హుండీలను లెక్కించారు. గత 28 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ. 2,58,56,737 ఆదాయంగా వచ్చినటు ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే, 379 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 8.80 కేజీల వెండి ఆభరణాలు సైతం లభించాయని పేర్కొన్నారు. వీటితో పాటు యూఎస్ఏ డాలర్లు 1093, కెనడా డాలర్లు 215, యూకే పౌండ్స్ 20, యూఏఈ ధీర్హామ్స్ 10, మలేషియా రింగేట్స్ 21, మాల్దీవ్స్ రుఫియాస్ 10, ఈరోస్ 10, సింగపూర్ డాలర్లు రెండు, మారిటియస్ 25 కరెన్సీ కరెన్సీని కానుకలుగా భక్తులు సమర్పించారని ఈవో వివరించారు.

# అత్యంత కచ్చితత్వంతో జాతీయ పశు గణన నేటినుంచే ప్రారంభంకానున్న సర్వే

## జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

విజయవాడ,అక్టోబర్24 (ప్రజా మంటలు): 21వ జాతీయ పశు గణన ప్రక్రియఈ నెల 25వ తేదీ శుక్రవారం నుంచి చేపట్టడం జరుగుతుందని.. అత్యంత కచ్చితత్వంతో గణాంకాల నమోదుకు అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు. గురువారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. విజయవాడలోని జేసీ క్యాంపు కార్యాలయంలో పశు గణన వాల్‌పోస్టర్లు, నియమావళి పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు గణనకర్తలకు ట్రావెలింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ నాలుగు నెలల పాటు పశుగణన నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 241 మంది పశుగణనకర్తలు, 47 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని, 20 మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలోని 7,02,900 కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేతలపై విమర్శలు తగవు

## గాదరి కిశోర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మందల సామేల్

హైదరాబాద్,అక్టోబర్24 (ప్రజా మంటలు): కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. గాదరి కిషోర్ తన స్థాయిని మించి మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కిషోర్‌కు లేదని తెలిపారు.గాదరి కిషోర్ ఒక చిచోరగాడు అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి ఇలా ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక కోస్తానని ఈ సందర్భంగా గాదరి కిషోర్‌ను ఎమ్మెల్యే సామేల్ హెచ్చరించారు. అయినా గాదరి కిషోర్ బతుకెంత... స్థాయేంత..? అని ఆయన నిలదీశారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ గాదరి కిషోర్‌కి సామేల్ సూచించారు. నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై మాట్లాడే అర్హత ఈ గాదరి కిషోర్‌కు ఉందా? అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు నీ వయస్సు ఎంత అని కిషోర్‌ని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కోమటిరెడ్డి తలుచుకుంటే గాదరి కిషోర్ నల్గొండలో అడుగుపెట్టగలడా..? అని నిలదీశారు. గాదరి కిషోర్ కథలన్నీ బయటకు తీస్తే జైలుకు పోవడం ఖాయమని పేర్కొన్నారు. గాదరి కిషోర్‌కు ఇచ్చిన డాక్టరేట్‌పైన సందేహాలు ఉన్నాయన్నారు. దీనిపై విచారణ జరపాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ సూచించారు. అక్రమ ఇసుక దందాలో గాదరి కిషోర్‌కు డాక్టరేట్ ఇవ్వవచ్చునన్నారు. మాజీ నక్సలైట్ నయీంతో కలిసి కిషోర్ చేసిన భూ దందాలపైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన మాత్రం ఆగదని ఆయన బల్లగుద్ది చెప్పారు. మూసిపై మాట్లాడే నైతిక హక్కు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులకు లేదని స్పష్టం చేశారు. ధర్నా చౌక్‌లు ఎత్తివేసిన వారు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని.. ఇది విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే సామేల్ పేర్కొన్నారు.

# దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్24 (ప్రజా మంటలు): దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. కేబినెట్ రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ రాజధాని అమరావతి రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కృష్ణా నదిపై కొత్తగా 3.2 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నట్లు చెప్పారు. అమరావతిని హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, నాగ్‌పూర్‌తో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అలాగే. ఉత్తర బిహార్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానించేందుకు నార్కటియాగంజ్ రక్సాల్, సీతామర్హి, దర్భంగా ? సీతామర్హి ముజఫర్‌పూర్ మార్గాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. రూ. 4553కోట్ల వ్యయంతో 256 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ. 1000కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు.



# వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

## రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు

యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

# శ్రీశైలానికి వరదప్రవాహం

జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 28,92 క్యూసెక్కులు వరద వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 1,18,776 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నది. కాగా, సాయంత్రం వరకు రిజర్వాయర్‌కి 1,89,328 క్యూసెక్కుల నీరు ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతున్నది. ఈ క్రమంలో నాలుగు గేట్లను ఎత్తి 1,12,800 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 9127 క్యూసెక్కులు, ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 96,600 క్యూసెక్కుల వరద సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం నీటి నిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉందని అధికారులు వివరించారు.

# డిపిఆర్ లేకుండానే మూసీ పునరుద్దరణ

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటెల


హైదరాబాద్,అక్టోబర్24 (ప్రజా మంటలు): మూసీ పునరుజ్జీవానికి ఇళ్లు కూల్చడం దేనికని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మూసీ విషయంలో ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరును భాజపా ఖండిస్తోందన్నారు. భాజపా ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. డీపీఆర్ లేకుండా మార్కింగ్ ఎట్లా చేస్తావ్ రేవంత్.. నిన్ను ఎన్నుకుంటే పేదల బతుకు ఇట్లా ఆగం చేస్తావా? గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట క్రమబద్ధీకరణ చేసింది. వాటిని భారాస స్థిరాస్తి వ్యాపారులు పేదలకు విక్రయించారు. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ నేతలే మొసలి కన్నీరు కారుస్తున్నారు. చెరువులన్నీ క్లీన్ చేయండి అభినందిస్తాం. డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా చూడండి. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు. అందులో విష రసాయనాలు కలుస్తున్నాయి. వాటిని అరికట్టి డైవర్షన్ చెయ్యి చాలు. ఎక్కడైనా ఎస్టీపీలు పనిచేస్తున్నాయా? పనిచేస్తే ఇంకా దుర్గంధం ఎందుకుంది. గత సీఎం హుస్సేన్ సాగర్‌ను ఎందుకు బాగు చేయలేదు. సచివాలయం బఫర్ జోన్‌లో కట్టలేదా? పేదల ఉసురు మంచిది కాదు.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. శుక్రవారం జరిగే మహాధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి' అని ఈటల పిలుపునిచ్చారు.

# పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఒప్పందం

## సరిహద్దుల్లో భారత్, చైనా ఒప్పందంపై రాజ్‌నాథ్

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. పరస్పర భద్రత సూత్రం ఆధారంగా ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశు వుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్- చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు.

# పెట్టుబడి పేరుతో 24కోట్లు కాజేసిన నిందితుల అరెస్ట్



హైదరాబాద్,అక్టోబర్24 (ప్రజా మంటలు): పెట్టుబడి పేరుతో బాధితుల నుంచి రూ. 24 కోట్లు కాజేసిన నలుగురు నిందితులను హైదరాబాద్ ఆర్థిక నేరవిభాగం పోలీసులు అరెస్టు చేశారు. బైబ్యాక్ పేరుతో రూ. 17 లక్షలు పెట్టుబడి పెడితే.. 100 నెలల పాటు ప్రతి నెలా రూ. 30వేలు ఇస్తామని ఆకర్షించారు. దీనికి అదనంగా పలు ప్రాంతాల్లో స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. ఆ భూమిలో గంధపు చెట్లు నాటి 13-15 ఏళ్లకు 50శాతం వాటా ఇస్తామని నమ్మబలికారు. పెట్టుబడి పెట్టిన మొదటి రెండు నెలలు చెప్పిన విధంగా రూ. 30 వేలు చొప్పున ఇచ్చారు. ఆ తర్వాత డబ్బులు చెల్లించడం ఆపేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. మొత్తంగా 120 మంది బాధితుల నుంచి రూ. 24 కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# "తెలంగాణకే తలమానికమైన ధర్మపురి నాటక సంస్థ"



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## అక్టోబర్ 25....ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా

తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి గత 88 సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936 లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు - నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది.

తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, అనేక నాటకాలు ప్రదర్శించారు.

ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుధా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది.

నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహా చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది.

నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు



పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది.

ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో నాటి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, గత రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, శ్రీనివాస్, రాంకిషన్ లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు. అయితే ఇటు వృద్ధ కళాకారులకు చేయూత, అటు నాటక ప్రదర్శన లకు తగిన ప్రత్సాహం అందించాల్సిన కనీస బాధ్యత

## ఆలోచన

ఆరోగ్యం మందగించింది
డాక్టర్ దగ్గరికి పోవాలి తప్పదు
ఆలోచన అనవసరంగా చేయొద్దు.డా.ఉవాచ
అనవసరం అంటే?
ఒత్తిడి ఎక్కువైతే ఏవో జబ్బులొస్తాయి
వైద్యుడి మాటకి నేను ఆలోచిస్తున్న
చేతిలో పని ఉన్నా ఆలోచన
అనాలోచితంగా చేసేదే.. మరి
ఆలోచన పోవాలంటే ఏమాలోచన జేయాలే?

- డా.భోజన్నగారి అనసూయ

## మధుర జ్ఞాపకం

కూడగట్టిన ఆనందం
తొడగొట్టిన జలపాతంలా!

మదిలో దాగిన ప్రేమ
ఎదలోని
హృదయపు స్పందనలా!

అనుబంధం ఆకాశాన
ఇంద్రధనుస్సుగా
మరచిపోని ప్రేమ
మధుర జ్ఞాపకంగా!

జగ్గయ్య.జి
9849525802

కవిత్వం

# ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు

## - ఏఐసీసీకి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ



హైదరాబాద్, (ప్రజామంటలు): కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కున్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# కుటుంబం అంతా జగన్..మాయ !

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కుడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు.

తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పొలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు.

అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటాననంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

# టిఆర్ఎస్ బీఫామ్ తో గెలిచిన సంజయ్ మాటలు విడ్డూరంగా ఉన్నాయి:దావ వసంత సురేష్

జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
టిఆర్ఎస్ బీఫామ్ పై గెలిచిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాటలు విడ్డూరంగా ఉన్నాయని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను దావ వసంతసురేష్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ బీఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలు చూస్తుంటే చాలా విడ్డూరంగా ఉందని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీని విడిచి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అర్ధరాత్రి కాంగ్రెస్ కండువా కప్పుకున్న రోజే కాంగ్రెస్ వ్యక్తి అయినాడని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిపోయి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మళ్లీ నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటున్నాను అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోక పోతే గాంధీభవన్లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెట్టిన సమావేశానికి ఎందుకు హాజరైనారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళినాడు అని జగిత్యాల లోని చిన్న పిల్లవాడు నుంచి పెద్ద వారి దాకా అందరికీ తెలిసిందే . ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఒక వైద్యుడు,వైద్యుని దగ్గరికి ఒక పేషెంట్ వస్తే ఎలా ప్రవర్తిస్తాడో తెలిసిన వ్యక్తి మరి ఇలా ఎందుకు మాట్లాడాడు అతని మానసిక ఆరోగ్య పరిస్థితి బాగాలేదు.గతంలో ఎమ్మెల్యే కి రాజకీయ జన్మనిచ్చింది బిఆర్ఎస్ పార్టీ మరియు కవితక్క అని చెప్పి, నిన్న మాత్రం కాంగ్రెస్ పార్టీ నేపథ్యం కలిగిన కుటుంబం అని సోయి లేకుండా మాట్లాడుతున్నాడన్నారని విమర్శించారు.





తమ కుటుంబ నేపథ్యం కాంగ్రెస్ పార్టీ అంటున్న ఎమ్మెల్యే గతంలో ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ జగిత్యాలలో మాట్లాడినప్పుడు ఎమ్మెల్యే రాహుల్ గాంధీని పప్పు అని స్క్రిప్ట్ చదివి, మరి ఎందుకు విమర్శలు చేశాడో చెప్పాలని, పార్టీ ఫిరాయింపుల విషయంలో ఎమ్మెల్యే పదవి పోతుందని భయంతో ఎమ్మెల్యే ఈ విధంగా మాట్లాడుతున్నారని, అది ఆయన పిరికితనానికి నిదర్శనమని అన్నారు. ఇంత నీచమైన దిగజారుడు రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని మేము బిఆర్ఎస్ పార్టీ తరఫున అడుగుతున్నామని,రూరల్ మండలము జాబితాపూర్ గ్రామం జరిగిన మారు గంగారెడ్డి అత్యాచారాన్ని బిఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తిగా ఖండిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నికోరుతున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తే ఈ హత్యకు పాల్పడ్డాడని అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాటలను బిఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తిగా ఖండిస్తున్నామని, హత్యకు, బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న నెర చరిత్రకు,రక్తపు మరకలకు,హత్యలకు బిఆర్ఎస్ పార్టీకి కానీ కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న ఏ ఒక్కరికీ కూడా సంబంధం లేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కెసిఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాడుతూ, కొట్లడుతూ ప్రజలకు సుభిక్షమైన సంక్షేమ పలాలు అందిస్తామే తప్ప, ఇటువంటి హత్య రాజకీయాలకు దూరంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు గట్టు సతీష్,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,కౌన్సిలర్ దేవేందర్ నాయక్,మాజీ ఏ ఎం సి చైర్ పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్,అర్బన్ మండల అద్యక్షుడు తుమ్మ గంగాధర్,మాజీ జెడ్పీటీసీ మహేష్,అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు,రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పడిగేల గంగారెడ్డి,ఆనంద్ రావు, ఆసిఫ్, శ్రీనివాస్, గంగారాజం, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ముత్తు, నాయకులు నక్క గంగాధర్, కొల్లూరి వేణు, చింతల గంగాధర్, ప్రణయ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బీర్పూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

### బీర్పూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్

జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా బీర్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు.
పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మ. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బీర్పూర్ ఎస్.ఐ కుమారస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా, ఎస్పీ జగిత్యాల గారి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకి "విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం" అను అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకి పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ నందుగల పలు రికార్డ్స్ గురించి తెలుపుతూ, ప్రతిరోజు పోలీసు వారి విధి నిర్వహణ గురించి వివరించినట్లు ఎస్సై తెలిపారు.








## మెటుపల్లి కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా నాగేశ్వర్ రావు

మెట్టుపల్లి అక్టోబర్ 24 (ప్రజామంటలు) :
బార్ అండ్ బెంచ్ స్నేహపూర్వక సంబంధాల్ని కొనసాగిస్తానని, న్యాయవాదులకు పూర్తి సహకారం ఉంటుందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం ఆయన మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి కోర్టుకు మొదటి అధికారిగా రావడం తనకి చాలా సంతోషంగా ఉందని, కోర్టులో అన్ని రకాల సౌకర్యల కల్పనకి సహకరిస్తానని అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విరివిగా న్యాయవిజ్ఞాన సదస్సుల్ని నిర్వహిద్దామని అన్నారు. పెండింగ్ కేసుల్ని పరిష్కరించడం కోసం న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, కొండా ప్రవీణ్ కుమార్, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారం శ్రీనివాస్, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, సోమ భూమేశ్వర్, రాంభూపాల్, మన్నె గంగాధర్, హరి భూషన్, సురక్ష, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చలో మల్యాల - బీడీ కార్మిక సంఘం పిలుపు

### బీడీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

గొల్లపల్లి అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
ఈ నెల 26న శుక్రవారం మల్యాలలో జరగబోయే జగిత్యాల జిల్లా బీడీ కార్మికుల ఏఐటీయూసీ అనుబంధ సంఘం మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు శ్రీగాధ దేవదాసు మునుగురి హనుమంతు, వెన్న మహేష్, కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని ఇందులో జగిత్యాల జిల్లాలో దాదాపు లక్ష మంది బీడీ కార్మికులు ఉంటారని చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మహాసభలో బీడీ కార్మికుల పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ దృష్టికి తీసుకువచ్చి చర్చలో పాల్గొని ఒక కార్మిక వర్గ ప్రజా సంఘం నిర్మాణానికి పునాదులు వేయాలని ఈ కార్మికుల వారి కుటుంబ ల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉండాలని మేము కోరుకుంటున్నామని కావున కార్మికులు రోలర్స్ ప్యాకర్స్ క్లార్క్ శేఖర్ బట్టీవాలా తదితర కార్మికులందరూ పాల్గొని నూతన శకానికి నాంది పలకాలని కోరారు.




## డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి కేటాయించండి

### జిల్లా ట్రెజరీ అధికారికి పి ఆర్ టి యు టి ఎస్ విజ్ఞప్తి

జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి ( డిటిఓ ) సోఫియా ని కలిసి 2024 డిఎస్సీ ద్వారా నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు అందరికీ జిల్లా విద్యాధికారి ఉత్తర్వుల మేరకు నెల 10వ తేదీ ని మొదటి నియామకపు తేదీగా పరిగణిస్తూ ఎంప్లాయ్ ఐడి లను కేటాయించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది.



## ప్రతి గ్రాడ్యుయేట్ నవంబరు 6 లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా బి. సి సంక్షేమ సంఘం వినతి

జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) :
జిల్లా కేంద్రంలో జరిగిన బి.సి సంక్షేమ సంఘం సమావేశంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు. వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని ఓటరు నమోదు ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని మునిపట్ల లక్ష్మినారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ (న్యాయవాది), బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రియాంక సభకు జనాలను తరలించారు

### టూరిస్ట్ ప్రాంతాలకు తీసుకు వెళతామని చెప్పారు

### బిజెపి అభ్యర్థి నవ్యా హరిదాస్ విమర్శలు

తిరువనంతపురం,అక్టోబర్24 (ప్రజా మంటలు) : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన క్రమంలో ఆమె నిర్వహించిన రోడ్‌షో పై భాజపా అభ్యర్థి నవ్యా హరిదాస్ విమర్శలు చేశారు. టూరిస్ట్ ప్రదేశానికి తీసుకువెళతామని ప్రియాంక సభకు జనాన్ని తరలించారంటూ వ్యాఖ్యానించారు. 'ఆమె ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చారు. నాకు కార్పొరేషన్ కౌన్సిలర్‌గా ప్రజల కోసం ఏళ్లతరబడి పనిచేసిన అనుభవం ఉంది. ఒక అభ్యర్థి గొప్పతనం వారి కుటుంబ ఆధిపత్యమే ప్రమాణమైతే అది ఆమెకు మాత్రమే చెందుతుంది. భాజపాకు అలాంటి ప్రమాణాలు లేవు. ఆమె రావడం, రోడ్ షోలు నిర్వహించడం వంటివి సంవత్సరానికి వచ్చిపోయే ఫెస్టివల్ సీజన్ లాంటివి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. ఇక, భాజపా అభ్యర్థి నవ్యా హరిదాస్ గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్‌ల నుంచి పోటీ చేసి గెలిచిన రాహుల్‌గాంధీ.. వయనాడ్ స్థానాన్ని వదులుకున్నారు. ఈక్రమంలో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలో భాజపా నుంచి నవ్యా హరిదాస్, కాంగ్రెస్ నుంచి ప్రియాంకాగాంధీ బరిలో ఉండగా.. ఎల్‌డీఎఫ్ తరఫున సీపీఐ నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకెరీ పోటీ చేస్తున్నారు. నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది.

## పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ గైర్హాజరు

### సమావేశాన్ని వాయిదా వేసిన కమిటీ

న్యూఢిల్లీ( (ప్రజా మంటలు) : పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ మాధబి పురీ బచ్ గైర్హాజరయ్యారు. దేశంలోని నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించేందుకు సెబీ చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాలరీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియజేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ స్పందించారు. మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె దిల్లీకి వచ్చే పరిస్థితి లేదని ఉదయం 9:30గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం'అని తెలిపారు. బచ్‌కు పీఏసీ కమిటీ సమన్లు పంపండం ఇది రెండో సారి.

# ప్రయివేట్ ఆసుపత్రుల్లో ప్రసూతి ఆపరేషన్లు తగ్గాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అక్టోబర్ 24 (ప్రజామంటలు): జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ లో చాలా ఎక్కువ శాతం సి సెక్షన్ ప్రసవాలు(ప్రసూతి ఆపరేషన్లు) అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యం వారితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వచ్చే నెల వరకు ప్రయివేటు హాస్పిటల్ లో సి –సెక్షన్ డెలివరీ లు తగ్గాలని..నార్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్ లు చొరవ చూపాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్ లు ఎన్ని అవుతున్నాయో అనే వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతి నెల 5 వ తారీఖు వరకు వివరాలను ఇవ్వాలన్నారు. ఏ హాస్పిటల్ వారు అయితే తీరు మార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా, సి సెక్షన్ లను చేస్తున్నారో, వారి పై క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .మెడికల్ ప్రాక్టీస్ చేసే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజమాన్యం వచ్చే నవంబర్ 15 వరకు రిజిస్ట్రేషన్ ను తప్పకుండ చేసుకోవాలన్నారు.ఏ ట్రెట్మెంట్ అయిన...రిజిస్ట్రేషన్ అయిన హాస్పిటల్ ద్వారా మాత్రమే జరగాలన్నారు. మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి సెక్షన్ లు చేసే హాస్పిటల్ ల మీద అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. టీం ఇచ్చిన రిపోర్ట్ ను ఆధారం చేసుకోని ఆయా ప్రయివేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే వారి పైన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశం లో డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎం ఎ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినైజేషన్ ప్రొగ్రాం ఆఫీసర్ స్వర్ణ కుమారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధీర్, జిల్లా లోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ లు పాల్గొన్నారు.





# విద్యార్థులు విద్యతో పాటు సమాజ పరిణామాలు అవగాహన చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ అశోక్

జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : విద్యార్థులు విద్య తో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలను అవగాహన చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్యేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పనితీరు ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

ఫ్రెండ్లీ పొలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి. పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు. నేరాలు జరగకుండా నివారించడంలో మరియు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి. సైబర్ నేరాలగురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని వివరించడం జరిగింది. అన్నీ విషయాలపై అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, ఐ టి కోర్ , భరోసా సిబ్బంది, షిటీమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీ రఘు చందర్, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, రామక్రిష్ణ వేణు, ఐటి కోర్, డి సి ఆర్బి ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,రఫిక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, ఆర్ ఎస్ ఐ లు విద్యార్థులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సిద్ధిపేటలో ఉచిత ఓటరు నమోదు కార్యాలయాన్ని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





సిద్దిపేట అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గళమెత్తుతానని పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఉచిత ఓటరు నమోదు కార్యాలయం ను ప్రారంభించారు...అనంతరం పలువురు పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు ..వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు ఇప్పటికే మిస్డ్ కాల్ క్యాంపియన్ ప్రారంభించినట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో తమ ప్రతినిధులు కేంద్రాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటారని, ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని నరేందర్ రెడ్డి తెలిపారు..ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు...అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుంటారని అన్నారు.గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు రాజకీయాలకే సమయం కేటాయించారు తప్ప నిరుద్యోగులు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. నిరుద్యోగులకు అండగా నిలిచి ..ప్రభుత్వానికి –పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకుకృషి చేస్తానని వెల్లడించారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపై రివ్యూ

జనగామ అక్టోబర్ 24 (ప్రజామంటలు) : అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులపైన ఎంపీడీఓ,ఎం. ఈ. ఓ ,ఇంజనీరింగ్ అధికారులతో మండలాల వారీగా అదనపు కలెక్టర్ పింకెష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ అభివృద్ధి పనులను త్వరగా పూర్తీ చేయాలన్నారు. ఆలాగే పూర్తి అయిన పనులకి సంబందించిన ఎంబీ రికార్డ్స్ ను పక్కాగా ప్రిపేర్ చేయాలన్నారు.

అన్ని మండలాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కింద పూర్తి చేసిన పనులకు సంబంధించిన ఎంబి రికార్డ్స్ ను సంబంధిత ఏజెన్సీ వాళ్ళు ఈ వారం రోజుల్లో పూర్తిచేసి నవంబర్ 10 లోపు పంపించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ మాధురి షా, డి. ఈ. ఓ రాము, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఏం ఈ ఓ లు, ఇరిగేషన్ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



జనగామ అక్టోబర్ 24 (ప్రజామంటలు) : గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్గా ఐదుగురితో నియమించబడ్డ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గ్రామాలలో రాజకీయాలకతీతంగా నిజమైన లబ్ధిదాలని ఎంపిక చేయాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. జనగామలో సిపిఐ జనగామ మండల సమితి సమావేశం ములకల లక్ష్మయ్య అధ్యక్షత వహించగా రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్గా ఇద్దరు మహిళలు, ఒక ఎస్సీ ఎస్టీ, ఒక బీసీ,ఒకరు ఇతరు లతో కలిసి ఐదుగురు సభ్యుల చేత కమిటీ ఏర్పాటు చేయడం జీవో ద్వారా తెలిపిందన్నారు.స్పెషల్ ఆఫీసర్ రాజకీయ వ్యక్తి కాదని, గ్రామములో నిజమైన లబ్ధిదారులు అందని రాజకీయాలకతీతంగా ఎంపిక చేసి లిస్టు ఇవ్వాలని ఇది ప్రజల ముందు బహిరంగపరచాలని, గ్రామాలలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చేస్తే ప్రజలందరూ హర్షిస్తారని రాజారెడ్డి అన్నారు. నియోజకవర్గానికి 4000 ఇల్లు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా వార్తలు వచ్చిన నేపథ్యంలో పేదలు ఎంతో ఆశతో ఉన్నారని, వారందరికీ ఇల్లు కట్టిస్తే ప్రభుత్వాన్ని ఆదరిస్తారని అన్నారు. సిపిఐ పార్టీగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి లిస్టు ప్రభుత్వానికి ఇవ్వాలని కార్యకర్తలను సమావేశంలో కోరారు. అలాగే రుణమాఫీని రెండు లక్షల పై దాటిన వారందరూ కూడా వెంటనే బ్యాంకులో వేయాలని, వర్షాకాలం, వేసంగి పంటలకు రైతు భరోసా డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రాజారెడ్డి కోరారు. గ్రామాలలో పార్టీ సభ్యత్వం త్వరలో పూర్తి చేసి శాఖా మహాసభలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నిర్మాణం చేయాలని, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చెల్లోజు మల్లేశం, లింగాల రాములు, మేడుదుల మల్లేశం, గూళ్ళ శ్రీహరి, సిద్ధి రాములు, శ్రీనివాస్, గుగులోతు రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# బైరి రవికి ఘనంగా సన్మానం

కొడిమ్యాల: అక్టోబరు 24 (ప్రజా మంటలు) : కొడిమ్యాల మండల కేంద్రము లో గురువారం ప్రవాస భారతీయుడు బైరి రవిని (సింగాపూర్) వందే మాతరం ఫ్రెండ్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం దుర్గాదేవి ఫోటోను అందజేసారు. వందేమాతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గా దేవి విగ్రహాన్ని కొనివ్వడమే కాకుండా సేవ చేసిన సందర్భముగా సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ,అంతర్జాతీయ అవార్డ్ గ్రహీత ఏనుగు ఆదిరెడ్డి, వందే మాతరం ఫ్రెండ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జువ్వాడి

కోరుట్ల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : కోరుట్ల నియోజకవర్గంకు సంబంధించిన 28 లక్షల 22 వేల రూపాయల విలువగల 72 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పింఛన్లు పంపిణీ సక్రమంగా జరుగుతుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తొందర తొందరగా వస్తున్నాయని ఆయన అన్నారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కౌన్సిలర్స్ ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, గడ్డమీది పవన్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, మహిపాల్ రెడ్డి వెంకటేష్ గౌడ్, ఎంబేరి సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మచ్చ కవిత, చింత రూపలత తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలోని టిఫిన్ సెంటర్లను తనిఖీలు చేసిన మున్సిపల్ అధికారులు



కోరుట్ల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్స్, బిర్యానీ సెంటర్, స్వీట్ హౌస్ అండ్ బేకరీ లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని మరియు వాళ్ళ వినియోగించు నూనె, పాత్రలు క్లీన్ గా ఉంచనందుకు గాను వాటిని పరిశీలించి సుమారుగా 12,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో, బట్ట సంచులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మరియు జగదీశ్వర్ జవాన్లు చిట్యాల రమేష్ చిట్యాల రాజ్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని మరియు టిఫిన్ సెంటర్ బిర్యాని సెంటర్ స్వీట్ హౌస్ అండ్ బేకరీ లు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అసైన్డ్ భూముల ధరణి పట్టాలను రద్దు చేయాలి

### దళిత, సిపిఐ నాయకుల డిమాండ్




ఎల్కతుర్తి అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి ఇందిరాగాంధీ ప్రభుత్వ ఆయంలో దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధరణి పేరుతో అక్రమంగా పట్టాలు చేసిన, భూమి పట్టాలను రద్దు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో భూములేని దళితులకు ప్రభుత్వ భూములైన పంచరాయి, పంచరాయి, శిఖాలను, దళితులకు పట్టాలిచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆయంలో ధరణి పేరుతో అంగబలం ఆర్థిక బలం ఉన్న వ్యక్తులతో రెవెన్యూ యంత్రాంగం కుమ్మక్కై ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు చేసినారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి వ్యాపారం చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం వివరిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచేంతవరకు పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములను సమగ్ర సర్వే చేసి దళితులకు స్వసిత భూమి హక్కు పట్టా పాస్ బుక్కులను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్, నాయకులు తాండ ముండయ్య, మర్రి విజయ్, రేణిగుంట్ల సాంబయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ఎల్ఓసి చెక్కులు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే

కోరుట్ల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : కోరుట్ల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మెట్ పల్లి పట్టణానికి చెందిన మార్గం భూదేవికి మంజూరైన లక్ష యాభైవేళ రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కుని బాధితురాలికి అందిచారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బి.సాయికుమార్ కు మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితుడికి అందించారు. కోరుట్ల పట్టణానికి చెందిన పి.నరేష్ కు మంజూరైన డెబ్బైఐదు వేల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను తొందరగా వచ్చేటట్లు చూసి బాధితులను ఆదుకుంటానని ఆయన తెలిపారు.

## హెచ్ ఐ వి ఎయిడ్స్ లపై విస్తృత అవగాహన సదస్సులు





హనుమకొండ అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : దేశాయిపేట, వరంగల్ లోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ పిల్లలకు ఆర్ డి ఎమ్ ఎమ్, సి బి ఓ సంస్థ వారు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఎమ్ ఎమ్ ప్రాజెక్టు మేనేజర్ వి. ఈశ్వర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి వైరస్ ఒకరినుంచి మరొకరికి కేవలం నాలుగు మార్గాల్లో వ్యాపిస్తుందని, సరియైన అవగాహన లేని అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా హెచ్ ఐ వి వైరస్ లు వ్యాపిస్తాయని తెలిపారు. కలుషితమైన డ్రగ్స్, మత్తుమందు సూదులు ద్వారా, హెచ్ ఐ వి వైరస్ లతో కలుషితమైన రక్త మార్పిడి ద్వారా, హెచ్ ఐ వి సోకిన గర్భిణీ స్త్రీలు ఏ ఆర్ టి మందులు వాడనట్లైతే వారికి పుట్టబోయే బిడ్డలకు తప్పక హెచ్ ఐ వి సోకవచ్చని అన్నారు. ఈ నాలుగు మార్గాల ద్వారా తప్ప ఇంకెవిధంగా ఈ వ్యాధులు సోకవాణి, పిల్లలకు అర్థమయ్యే విధంగా చాలా చక్కగా వివరించారు, హెచ్ ఐ వి బారిన పడకుండా అందరు ఏ బి సి డి ఫార్ములా (" ఏ అంటే ఆఫ్టర్ మ్యారేజ్ ఓన్లీ సెక్స్ జోలికి వెళ్ళాలని, బి అంటే బి ఫేత్ ఫుల్ టు స్పౌజ్ అంటే భార్య భర్త పట్ల, భర్త భార్య పట్ల నమ్మకంగా వుండాలని, సి అంటే సెక్స్ తప్పనిసరయితే కండోమ్ వాడాలని, డి అంటే పైన ఏ బి సి ఫార్ములా పాటించినట్లయితే తప్పకుండా డెత్ అవుతారు)ను పాటించాలని సూచించారు.

హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ లు వేరు వేరు హెచ్ ఐ వి అనేది వైరస్ అని ఎయిడ్స్ అనేది వ్యాధి అని చెపుతూ ఏ కారణం వల్లనైనా హెచ్ ఐ వి సోకిన వాళ్ళు నిర్భయంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభించే " ఏ ఆర్ టి" మందులు వాడితే వారిలోని హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాధిగా మారకుండా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చు అని చెప్పారు. ఏ ఆర్ టి మందులు వాడకపోతే హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాధిగా మారుద్దని , ఎయిడ్స్ స్టేజికి వెళ్ళినవారు ఎక్కువ కాలం బతకరని చెప్పారు. హెచ్ ఐ వి నీ నిర్మూలించలేము కానీ నివారించ వచ్చు అనగా సరియైన అవగాహనతో హెచ్ ఐ వి నీ మన దరికి రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓయాసిస్ స్కూల్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఇప్పుడు పిల్లలు తెలుసుకున్న విషయాలను తెలిసిన వాళ్ళందరికీ తెలియపరచి అందరు హెచ్ ఐ వి పట్ల అవగాహన కలిగి ఉండేలా చేసి ఏ ఒక్కరూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ లకు గురికావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, ఆర్ డి ఎమ్ ఎమ్ స్టాఫ్ ఓ ఆర్ డబ్ల్యూ లు స్వాతి, సరస్వతి లు పాల్గొన్నారు.

## అంబర్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు షురూ



సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజామంటలు) :అంబర్ నగర్ లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ గురువారం ప్రారంభించారు. రూ. 29 లక్షల నిధులతో చేస్తున్న సీసీ రోడ్డును అంబర్ నగర్ శకుంతల స్కూల్ వరకు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, రాజేశ్, జగదీశ్ స్వామి పాల్గొన్నారు.

ఋఋఋ

## రేప్ కేసుల ధర్యాప్తు లన్నీ ఇలాగే వేగంగా జరగాలి

**కాజీపేట ఘటనలో వెంటనే సీఐపై ఎఫ్ఐఆర్ నమోదు**

**నెట్ వర్క్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సంస్థ ప్రతినిధి నాగరాజు**



సికింద్రాబాద్ అక్టోబర్ 24 (ప్రజామంటలు) : కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.రవికుమార్ పై 16 ఏండ్ల మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనలో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని నెట్ వర్క్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సంస్థ ప్రతినిధి ఎస్.నాగరాజు స్వాగతించారు. వడ్డేపల్లి ప్రాంతంలోని తన ప్లాట్ లో బాలికను బెదిరించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలి పేరేంట్స్ కాజీపేట పీఎస్ లో ఫిర్యాదుచేయగా వెంటనే విచారణ జరిపిన పోలీసులు నిందితుడు సీఐపై ఫోక్స్ చట్టం కింద నమోదు చేసిన విషయం విదితమే. ఓ పోలీస్ అధికారి అయి ఉండి, ఇలాంటి దురాగతాలకు పాల్పడిన సీఐ ఎం.రవికుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్చేశారు. మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఆయన ఖండించారు. రోజు, రోజుకి పెరుగుతున్న అత్యాచారాల కేసుల్లో కూడ ఇలాగే వేగంగా విచారణ జరిపి , ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆధారాలతో సహా ఛార్జ్షీట్ లు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నెట్ వర్క్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్స్ రాచకొండ మల్లేశ్, అశోక్, ప్రసాద్, బిసంతోష్, వెంకటేశ్వర్లు, బస్వరాజ్, నవీన్ రాజ్, వెంకటస్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రజసేవతోనే నాయకులకు గుర్తింపు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



సికింద్రాబాద్, అక్టోబర్ 24 (ప్రజామంటలు) : క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవ చేసే నాయకులకే గుర్తింపు ఉంటుందని, ఇలాంటి వారినే ప్రజలు నాలుగు కాలాల పాటు కీర్తిస్తారని సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావుగౌడ్ అన్నారు. గురువారం బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈసందర్బంగా కంది నారాయణ కు కేకు తినిపించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అధిష్టానం సముచిత స్థానం కల్పించాలి



జనగామ అక్టోబర్ 24 (ప్రజామంటలు) : కాంగ్రెస్ పార్టీ వృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలకు అధిష్టానం సముచిత స్థానం కలిపిస్తే కార్యకర్తల్లో మనోధర్యం పెరుగుతుందని న్యాయవాది మైనార్టీ నాయకులు జమాల్ షరీఫ్ వైస్ చైర్మన్ టిపిసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ కు విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన నాటి నుంచి వివిధ ఎన్నికల్లో ఎలా కృషి చేసారో పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వివరించి వినతి పత్రం అందించారు. అనంతరం ఎంఎల్ సి ఆమిర్ అలీ ఖాన్ ని కలిది,తనను ఆశీర్వదించాలని జమాల్ షరీఫ్ కోరారు.



## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

జనగామ అక్టోబర్ 24 (ప్రజా మంటలు): పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచారాన్ని అందించి పశు సంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు.పశుగణన సమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45 న్యూమరేటర్స్ ఉండగా, 23 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షల శిబిరం



జనగామ అక్టోబర్ 24 (ప్రజామంటలు) : జనగామ వివర్స్ కాలనీలో స్థానిక వివర్స్ కాలనీలో డిస్ట్రిక్ట్ క్యాంపు కో ఆర్డినేటర్ ఎండి జహంగీర్ అద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో లేబర్ కార్డు కలిగిన దాదాపు 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ క్యాంపు నిర్వాహకులు సిఎస్సి వరంగల్ డివిజన్ మేనేజర్ రామంచ సుమన్, స్థానికులు బిట్ల నాగేంద్ర బాబు, శ్రీరామ్ శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు,కొండా శ్రీనివాస్ , బిర్రు సత్యనారాయణ కోడం కుమార్, బింగి నర్సింహులు, కోడం నర్సింహులు , వంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్





జగిత్యాల అక్టోబర్ 24 (ప్రజా మంటలు) : జిల్లా ప్రజా పరిషత్ కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెడ్పీ కింద మంజూరైన పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరై పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, ఇంకా ప్రారంభం కానీ అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండ్ చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రాంట్స్ లో మంజూరు చేసిన పనులలో ఏదైనా అనవసరపు పనులు ఉండే మండల స్థాయి సమావేశం నిర్వహించి ఆ పనిని మార్పులు చేసుకోవాలని, అందుబాటులోని నిధులను ఎక్కడా వృధా కాకుండా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు మరియు జిల్లా స్థాయి అధికారులు (ఈ ఈ పి ఆర్, ఈ ఈ) లు పాల్గొన్నారు.

## 317 జీవో ద్వారా తమకు అన్యాయం -నర్సింగ్ సిబ్బంది

**ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్**







రాయికల్ అక్టోబర్ 24 (ప్రజా మంటలు) 317 జీవో ద్వారా తమకు అన్యాయం జరిగిందని నర్సింగ్ సిబ్బంది ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసారు. పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, నర్సింగ్ సిబ్బంది వినతికి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ రమాదేవి, డి సి హెచ్ ఎస్ డా.రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్ డా.శశి కాంత్ రెడ్డి, డా. రజిత,ఎమ్మార్వో ఖయ్యూమ్ ,వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గన్‌కు ఆనాడు లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు వచ్చిందో
# గుర్ల డయేరియాపై విచారణ జరుగుతోంది: అనిత




విజయనగరం,అక్టోబర్24(ప్రజా మంటలు):

గుర్ల డయేరియా పరిస్థితిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. మరణాలపై విచారణ సాగుతోందని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కి సడన్‌గా ప్రజల మీద ప్రేమ పుట్టడం ఆశ్చర్యకరమని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చాలామంది డయేరియాతో చనిపోయిన జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఒక్కరిని కూడా ఎందుకు పరిమర్శించలేదు? ఎందుకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు? అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డయేరియా ప్రబలిన దగ్గర నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. డయేరియా ప్రబలైన తర్వాత మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. వారు ఎలా చనిపోయారనే విషయంపై విచారణ జరుగుతుందని తెలిపారు. బోర్లలో బ్యాక్టీరియా ఉన్నందున ట్యాంక్‌ల ద్వారా వాటర్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో గత మూడు రోజులనుంచి కొత్త కేసులు నమోదు కాలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వాటర్ పైప్ లైన్‌లు మురుగు నీటి కాలువల్లో ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త మీద మాత్రం పన్ను వేసింది కానీ చెత్త ఎత్తలేదని విమర్శించారు. జగన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హూద్ హూద్ నుంచి చూస్తున్నామని? కానీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బోర్‌వేల్స్, అన్ని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క వాటర్ ట్యాంక్‌లో కూడా క్లోరినేషన్ జరగలేదని హోంమంత్రి అనిత చెప్పారు. గ్రామ పంచాయతీల నిధులు కూడా జగన్ దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సింపతీ క్రియేట్ చేయడం జగన్‌కి అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఆడపిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలన్నదే జగన్ ఆలోచన అని విమర్శించారు. అర్ధరాత్రి కల్లోకి ఏమొస్తే అదే మాట్లాడటం జగన్‌కి అలవాటుగా మారిందని హోంమంత్రి అనిత విమర్శించారు.

# గుర్త డయేరియా మరణాలను కప్పిపుచ్చారు

## గ్రామాల్లో ఆనాటి పరిస్థితులు ఇప్పుడు కానరావడం లేదు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ జగన్

విజయనగరం,అక్టోబర్24(ప్రజా మంటలు):

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురువారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. డయేరియా బాధితులను పరామర్శించారు. గతంలో వైసీపీ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దామని.. ఈ రోజున పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలని జగన్ అన్నారు. ఆ రోజు ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయాలు కనిపించేవని, వివిధ శాఖలకు సంబంధించి పనులు చేయించామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్యం కనిపించేదన్నారు. గుర్ల గ్రామంలో డయేరితో 14 మంది చనిపోయారన్న వాస్తవాన్ని కూడా ఈ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితిలో ఉందని, కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని జగన్ విమర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతుండగా ప్రజల్లో గందరగోళం చెలరేగింది. దీంతో జగన్ ఎంత సర్ది చెప్పినా వారు వినకపోవడంతో ప్రజలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్‌లో మీడియాతో మాట్లాడాలా.. వద్దా... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు, పోలీసులపై మండిపడ్డారు. తనకు తానే ప్రతిపక్ష హోదా ఇచ్చుకున్న జగన్.. లేని ప్రతిపక్ష నేత హోదాను ఉన్నట్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్థానిక వైసీపీ నేతలు సర్ది చెప్పడంతో జగన్ మళ్లీ మీడియాతో మాట్లాడారు. తన తల్లి, చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రతి ఇంట్లో కుటుంబ కలహాలు ఉంటాయని జగన్ అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎంత పతనమైందో గుర్లను చూస్తే అర్థమవుతుందని, మృతుల సంఖ్యను కూడా దాచిపెడుతున్నారని ఆరోపించారు. గుర్ల మండలంలో డయేరియాతో మొత్తం 14 మంది మృతి చెందారన్నారు. ఒక్కొక్క కుటుంబానికి వైసీపీ తరపున రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవటానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆరోపించారు.





# దూసుకొస్తున్న 'దానా'

విశాఖపట్నం (ప్రజా మంటలు): బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతావరణశ్శాఖ అధికారులు అన్నారు. అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడించారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖపట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942-240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసు కోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు.

తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు

తుఫాను కారణంగా ఈ నెల 24, 25 తేదీల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వేశాఖ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 24న కటక్-పారాదీప్ స్పెషల్, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-ఆనంద్‌విహార్ ఎక్స్‌ప్రెస్, పూరీ-షాలీమార్, న్యూఢిల్లీ-భువనేవ్వర్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు కానున్నాయి. 25న పారాదీప్-పూరీ ఎక్స్‌ప్రెస్, చెన్నై-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, షాలీమార్-పూరీ, భద్రక్-ఖరగ్‌పూర్ స్పెషల్ రైళ్లను రద్దు చేసినట్టు ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. దానా తుఫాన్ ప్రభావంతో ఈ నెల 24, 25, 26 తేదీల్లో అటు భువనేశ్వర్, ఇటు విజయవాడ వైపు వెళ్లే 51 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు ఎటువంటి సమాచారం కావాలన్నా హెల్ప్‌లైన్ డెస్క్ సిబ్బందిని లేదా.. టోల్‌ఫ్రీ 08942-286 213, 85912 85913 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



# కేసీఆర్ కనుసన్నల్లోనే కాళేశ్వరం నిర్మాణం

- ఆయన ఆదేశాలతోనే డీపీఆర్‌పై నిర్ణయం
- ఉన్నత స్థాయి కమిటీ సూచనల మేరకే మార్పులు చేశాం
- కమిషన్ ఎదుట మాజీ ఈఎన్సీనల్లా వెంకటేశ్వర్లు



హైదరాబాద్, (ప్రజా మంటలు):

అప్పటి ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకే మేడిగడ్డ ఆనకట్టలో నీరు నిల్వ చేసినట్లు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న కమిషన్, ఇవాళ మరోమారు ఆయనను ప్రశ్నించింది. గత విచారణకు కొనసాగింపునకు నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. రెండు విడతలుగా చేసిన విచారణలో 128 ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ తయారీ నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది.2016 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల సమీక్షలో నిర్ణయం జరిగిందన్న వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి ముఖ్యమంత్రిదేనని, సమీక్షకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. డీపీఆర్ కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత మార్పులు జరిగాయా అని జస్టిస్ ప్రశ్నించారు. నిర్మాణ ప్రాంత పరిస్థితి ఆధారంగా కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత డీపీఆర్?లో మార్పులు జరిగాయన్న వెంకటేశ్వర్లు, ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాల మేరకు మార్పులు జరిగాయని చెప్పారు. మూడు ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సంస్థ సూచించిందని తెలిపారు. ప్రభుత్వ, అధికారుల ప్రమేయం లేకుండా వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది. పలు ప్రశ్నలకు సమాధానంగా అప్పటి ప్రభుత్వాధినేత నిర్ణయాల మేరకే ముందుకెళ్లినట్లు వెంకటేశ్వర్లు కమిషన్?కు తెలిపారు. ప్రాణహిత - చేవేళ్ల పనుల కోసం ఖర్చు చేసిన రూ. 16 వేల కోట్లు వృథా చేయడం ఏ మేరకు సబబని ప్రశ్నించిన కమిషన్, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా అడిగింది. అప్పటి ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు తెలిపారు. కేవలం 2 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తారా? అని కమిషన్ ప్రశ్నించింది.తమ్మిడిహట్టి నుంచి తక్కువ విద్యుత్, రెండు లిఫ్టులతోనే నీరు వచ్చేది కదా అన్న కమిషన్, మూడు లిఫ్టులు, భారీ మొత్తంలో విద్యుత్ ఉపయోగించాల్సిన అవసరం ఏముందని అడిగింది. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు వివరించారు. రెండు లక్షల అదనపు ఆయకట్టుతో పాటు 18 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరణ కూడా ఉందని తెలిపారు. విశ్రాంత ఇంజినీర్ల సూచనలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని, ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారా అని జస్టిస్ పీసీఘోష్ ప్రశ్నించారు. ఆ అంశం తనకు తెలియదని వెంకటేశ్వర్లు చెప్పారు.డీపీఆర్ సమర్పించేందుకు ఆరేళ్ల సమయం ఎందుకు పట్టిందని, కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండానే అదనపు టీఎంసీ పనులు ఎందుకు చేపట్టారని కమిషన్ అడిగింది. పైనుంచి ఉన్న ఆదేశాల మేరకు అదనపు టీఎంసీ పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఎవరి ఆదేశాల మేరకు మేడిగడ్డలో నీరు నిల్వ చేశారన్న కమిషన్ ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకు నీరు నిల్వ చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రత్యేకమైనవని, పంప్ హౌస్?ల నుంచి నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నిర్మించిన ఆనకట్టలు అని పేర్కొన్నారు. ఓ దశలో నల్లా వెంకటేశ్వర్లుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్ పీసీ ఘోష్, కమిషన్ ఎదుట హాజరైన విషయాన్ని గుర్తు పెట్టుకొని నిజాలు, డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే చెప్పాలని స్పష్టం చేశారు. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. రేపు మళ్లీ విచారణకు హాజరు కావాలని నల్లా వెంకటేశ్వర్లును కమిషన్ ఆదేశించింది.



DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com